
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
సోమవారం 20 అక్టోబరు 2025 | 5



కార్తీకంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు
- గిరిప్రదక్షిణ రోజున ఉదయం పల్లకీసేవ, మధ్యాహ్నం సత్యరథం 7
- అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు

సామర్లకోటలో కుంభవృష్టి
- భారీ వర్షంతో పట్టాలపైకి నీరు
- స్తంభించిన రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ
- పలు రైళ్లు ఆలస్యం 7
- పనుల్లో అధికారులు నిమగ్నం



సామర్లకోటలో పట్టాలపైకి చేరిన నీరు

స్నేక్ లవర్స్
- విష సర్పాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఆలోచన
- స్నేక్ రెస్క్యువర్స్‌గా మారే వారికి శిక్షణ
- ప్రత్యేక యాప్ రూపకల్పనకు కాకినాడ జిల్లా అటవీ శాఖ ప్రణాళిక 6



భూలోకంలో యమలోకం!



ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో గోరింకరత్న వార్షిక మహోత్సవాల్లో భాగంగా యమలోకం వీధి కళాప్రదర్శన ఇలా నిర్వహించి కళాకారులు ఆకట్టుకున్నారు

అంతర్వేదిలో రయ్ రయ్.. 7
- బీచ్‌లో ఏటీవీ బైకులు
- ఆనందంలో పర్యాటకులు

పొల్లూరు జలపాతం వద్ద పర్యాటకుల సందడి 7

అమావాస్య చీకట్లు... దీపాల వెలుగులు

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చీకటి వెలుగుల రంగేళి.. మన జీవితమే ఒక దీపావళి అన్నారు మనసుకవి ఆత్రేయ.. అసలు దీపా వళి ఎందుకు చేస్తారు..ఏమిటా విశిష్టత అంటే.. అమా వాస్య చీకట్లలో దీపాల వెలుగులు విరజిమ్మే పండుగ దీపావళి. ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజున లోక కంటకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణ సమేతసత్యభామ సంహరించి భూభారాన్ని తగ్గించిందని..ఆ విజయానికి ప్రతీకగా మరునాడు అమావాస్య రోజున చీకట్లను తరిమికొట్టి దీపాల కాంతులతో శ్రీకృష్ణ సత్యభామలను ప్రజలు స్వాగతించారు. ఆనాటి నుంచి అశ్వయుజ మాస అమావాస్య నాడు దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అరణ్యవాసాన్ని పూర్తి చేసుకుని శ్రీరామ చంద్రుడు అ యోధ్య ప్రవేశించిన రోజు కూడా ప్రజలంతా దీపపు దివ్వెల వెలుగులతో స్వాగతం పలకడంతో ఆ నాటి నుంచి దీపావళి పండుగ ప్రసిద్ధి చెందిందని ప్రతీతి.



ముస్తాబైన..ముంగిళ్లు

ఆనంద.. దివాళీ!



లక్ష్మీదేవి.. రావాలని!



రాజమహేంద్రవరంసిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ అంటే అందరికీ ప్రత్యేకమే.. మార్వాడీలు, జైన్‌లకు మరీనూ.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వేలాదిగా మార్వాడీ, జైన్‌లు ఉన్నారు. దీపావళికి ముందు వచ్చే ధనత్రయోదశి నాడు మార్వాడీలు తమతమ ఇళ్లలో వెండి, బంగారు వస్తువులు, భారీ నగదుతో లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. అనంతరం వ్యాపార సంస్థల పద్దుల పుస్తకాలను మార్చుకుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్చి నుంచి మార్చికి ఆర్థిక సంవత్సర లెక్కలు చూసుకుని పద్దు పుస్తకాలు కొత్తవి ప్రారంభిస్తారు. మార్వాడీలు, జైన్‌లు మాత్రం దీపావళికి వారి సొంత పద్దు పుస్తకాలను మార్చుకుంటారు. దీపావళి రోజున పూజ చేసి దుకాణాలు మూసివేస్తారు. మరుసటి రోజు దుకాణం తెరుచుకుని భోణీ చేయించుకుని నూతన పద్దు పుస్తకాలు ప్రారంభిస్తారు. కుటుంబ సమేతంగా దీపావళికి లక్ష్మి దేవి పూజ చేస్తా రు.రామ్‌దేవ్ మందిరానికి వెళ్లి వచ్చి పెద్దల ఆశీర్వాదం తీసుకుని పండుగ చేసుకుంటారు.

కాకినాడ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): చీకటిని పారద్రోలి.. వెలుగును స్వాగతించే పండుగ దీపావళి. ఇంటిల్లపాదీ ఎంతో సందడిగా ఆనందంతో చేసుకొనే ఈ పండుగను మరింత కాంతిమంతంగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా వాసులు సిద్ధమయ్యారు. కాసులను కురిపించే లక్ష్మీదేవిని స్వాగతిస్తూ పూజలు చేసేందుకు ముస్తాబయ్యారు. మార్కెట్లో అన్ని దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గడంతో పండగల వేళ మార్కెట్లో సందడి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా నిత్యావసరవస్తువులు, ఎలక్ర్టానిక్స్ వస్తువులు, బైక్‌లు, కార్ల ధరలు తగ్గుముఖం పట్టడంతో కొనుగోలుకు పలువురు ఆసక్తికనబరుస్తున్నారు. సాధారణంగా దీపావళి అనగానే బాణసంచా కాల్చివేతకు పిల్లలు, పెద్దలు అధిక ప్రాధాన్యమిస్తారు. టపాసులతో ఊరూవాడా మోత ఎక్కిస్తారు. జాతి కులమత బేధాలు లేకుండా సకుటుంబ సపరివారంగా ఒక చోట చేరి ఆనందోత్సాహాలతో జరుపుకునే ఏకైక పండుగ దివ్య దీపావళి. దీపావళి రోజున సాయంత్రం గోగు కర్రలతో దివిటీలను వెలిగించి బాణసంచా కాలుస్తారు.. మార్వాడీలు, బెంగాలీలు, రాజస్థానీలు, మహాలక్ష్మి పూజ చేసి రాత్రంతా జాగారం ఉంటారు.ఆ రోజున ఏ ఇంట దీపాలు నిండుగా వెలుగుతాయో అక్కడ లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుందని ఋగ్వేదం చెబుతోంది. మతాబులు, చిచ్చుబుడ్లు, కాకర పువ్వొత్తులు, టపాసులు తదితర బాణసంచా కాలిస్తే వాటి నుండి వచ్చే పొగతో, క్రిమి కీటకాదులు దరిచేరవని శాస్త్రీయంగా చెబుతారు.కొంత మంది దీపావళి రోజున పితృకర్మలను ఆచరించి పితృదేవతలను స్వాగతించి ఇంటి ముంగిళ్లలో దివిటీలను వెలిగించి అ కాంతుల్లో పితృదేవతలను స్మరించుకుని వారిపేరు చెప్పి బంధుమిత్రులకు భోజనాలు వడ్డించడం మన తెలుగువారి ఆచారం. ఈ దీపావళి మనందరి జీవితాల్లో నవ్య కాంతులు వెదజల్లాలని..మనం చేసే ప్రతీ కార్యంలో విజయలక్ష్మి వరించాలని ఆకాంక్ష.

జీఎస్టీ తుస్!
అక్కడ తగ్గించినా..ఇక్కడ మామూలే

రాజమహేంద్రవరం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన జీఎస్టీ తగ్గింపు(సూపర్‌జీఎస్టీ) సుమారు 350కి పైగా వస్తువుల ధరలు తగ్గింపు రూపంలో జేబుకు కాస్త ఆదా చేసినా..దీపావళికి అత్యంత ప్రధానమైన టపాసుల్లో మాత్రం తుస్సుమంది. దీపావళి బాణసంచాపై జీఎస్టీ తగ్గింపు వర్తింప జేయకపోవడంతో ధరల్లో తగ్గుదల కనిపించలేదు. గతేడాది కంటే కాస్త పెరిగిన ధరలతోనే సామాన్యులు కొనుగోళ్లు జరిపారు.గతేడాది దీపావళి మందు గుండుపై జీఎస్టీ 12 శాతం నుంచి 28 శాతం వరకూ ఉండడంతో ధరలు మండిపోయాయి. ఇప్పుడు కూడా ఆ పన్నుల రూపేణా సాంత్వన లేక మంట తప్పలేదు.అయితే హోల్‌సేల్‌గా తాము కొనుగోలు చేసినపుడు జీఎస్టీ, సీఎస్టీ చెల్లించి సరుకు తెచ్చుకున్నా దుకాణాల వద్దకు చేరేసరికి మళ్లీ రూ.3 వేల వరకూ జీఎస్టీ అంటూ వాణిజ్య పన్నుల అధికారులు తీసుకుని రశీదు చేతిలో పెట్టారని వ్యాపారులు వాపోతున్నారు. మొత్తానికి అన్నీ కలిపి బాణసంచా ధరలు బాంబుల కంటే గట్టిగా పేలడంతో జేబు కకావికలమైంది. ప్యాకింగ్‌పై ఎంఆర్పీలు విక్రయ ధర కంటే 100 నుంచి 500 శాతం అదనంగా ఉండడంతో జీఎస్టీ ఏ ధరపై రిటైలర్‌కి విధిస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఉంది.

దీపావళిని సంతోషంగా జరుపుకోవాలి
- జిల్లావాసులకు కలెక్టర్ షాన్‌మోహన్ పండుగ శుభాకాంక్షలు

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ షాన్ మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ టపాసులు వెలిగించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మందుగుండు సామగ్రి కాల్చేటప్పుడు పిల్లల్ని వాటికి దగ్గరగా తీసుకురావద్దన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్ల వద్ద టపాసులు పేల్చవద్దన్నారు. బాణ సంచా కాల్చుతున్నప్పుడు ముఖం దగ్గరగా పెట్టవద్దని సూచించారు. అత్యంత ప్రమాదకరమైన బాణసంచా జోలికి వెళ్లవద్దని హితవు పలికారు. ఇంట్లో కాకుండా ఆరు బయట బాణసంచా కాల్చాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసే విక్రయ దుకాణ నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో దీపావళిని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మాట ఇచ్చారు.. నిలబెట్టుకున్నారు
- డిప్యూటీ సీఎం మా పాలిట దేవుడు: సెజ్ రైతులు
- కోనపాపపేటలో పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



కోనపాపపేటలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ ఎమ్మెల్యే దొరబాబు, సెజ్ రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

కొత్తపల్లి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సెజ్ నుంచి మినహాయించిన భూములకు ఎటువంటి రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా రైతులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయాలన్న జీవోను తెచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తమ పాలిట దేవుడు అని పలువురు సెజ్ రైతులు అన్నారు. కొత్తపల్లి మండలం పొన్నాడ శివారు కోనపాపపేటలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో సెజ్ రైతులు ఆది వారం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక వీవీఎస్ కల్యాణమండపంలో నిర్వహించిన సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సెజ్ రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో డిప్యూటీ సీఎం ఎటువంటి రుసుము చెల్లించకుండా ఉచిత రిజిస్ట్రేషన్ జీవో తెచ్చారన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఎవరు డబ్బులు డిమాండ్ చేసినా తనకు తెలియజేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ తనతోపాటు పలువురు ఎమ్మెల్యేలుగా పనిచేసినా సెజ్ రైతులకు ఏనాడూ ఎటువంటి ఉపకారం చేయలేకపోయామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన పవన్ జీవో తీసుకురావడం చరిత్రలో గుర్తుండిపోయే విషయమని అభినందించారు. ఆయన పిఠాపురం ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజల పూర్వజన్మసుకృతమన్నారు. అనంతరం సెజ్ రైతులకు ఏర్పాటు చేసిన విందులో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), ఆ పార్టీ వైద్య విభాగం ప్రతినిధి డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, సెజ్ పోరాట సమితి నాయకులు చింతా సూర్యనారాయణమూర్తి, బావిశెట్టి నారాయణ స్వామి, తెలగంశెట్టి వెంకటేశ్వర రావు, వేగిశెట్టి బాబులు, సూర్య నికిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు
- కలెక్టర్ షాన్ మోహన్

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ నేపథ్యంలో కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన వెలువరించారు. ఈవిషయాన్ని అర్జీదారులు గమనించాలన్నారు.

'రెడ్' హ్యాండెడ్‌గా..



- రేషన్ అక్రమాల అడ్డుకట్టకు చర్యలు
- బియ్యాన్ని గుర్తించేందుకు సంచార ర్యాపిడ్ కిట్లు అందజేత
- ఇప్పటికే జిల్లాకు చేరిన 28 కిట్లు
- ద్రావణం చల్లితే ఎరుపెక్కనున్న బియ్యం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టేందుకు ఇటీవల స్మార్ట్ రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం.. తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. పౌరసరఫరాలశాఖ ద్వారా జిల్లాలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా కూ టమి ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోంది. ఇప్పటికే పోర్టులలో గట్టి నిఘా, చెక్‌పోస్టుల ఏర్పాటు, నిరంతరం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ పెద్దఎత్తున జరుగుతోంది. ఈనేపథ్యంలో పోర్టుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న బియ్యం ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యమో! కాదో! తెలుసుకునేందుకు సంచార ర్యాపిడ్ కిట్లు అందిస్తోంది.

పోర్టుల ద్వారా తరలింపు

జిల్లాలో 6లక్షల54 వేలమంది కార్డుదారులు రేషన్ సరకులు నెలనెలా తీసుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం జిల్లా పౌరసరఫరాలశాఖ ద్వారా 9లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తోంది. నెలనెలా రేషన్ దుకాణాలకు వచ్చి నిత్యావసర వస్తువులు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కార్డుదారులనుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి వాటితో రేషన్‌బియ్యం మాఫియా కాకినాడ, విశాఖ వంటి పోర్టుల ద్వారా దేశాలు దాటిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ మాఫియా విచ్చలవిడిగా రేషన్ బియ్యం మాఫియా నడిపింది. కోట్లాది రూపాయల విలువ చేసే రేషన్ బియ్యాన్ని షిప్‌ల ద్వారా ఇతర దేశాలకు పంపేవారు. స్థానికంగా ఉన్న వైసీపీ నేతలే పేదల బియ్యాన్ని బొక్కేశారు. కార్డుదారులనుంచి నేరుగా వ్యాపారులతో కొనుగోలు చేయించి పోర్టిఫైడ్ రేషన్ బియ్యాన్ని మిల్లుల్లో పట్టించి సన్నబియ్యం మాదిరి సిద్ధం చేసి ఇతర దేశాలకు యథేచ్ఛగా తరలించి సొమ్ములు చేసుకునేవారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ తతంగం పెద్దఎత్తున సాగింది. ప్రభుత్వస్థాయిలో వీరికి అండదండలు ఉండడంతో ఆ వ్యాపారాన్ని అప్పట్లో అడ్డుకునేందుకు ఏ అధికారి సాహసించలేకపోయారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక..

కూటమి వచ్చాక రేషన్ బియ్యం అక్రమాలకు కాస్త అడ్డుకట్ట వేసింది. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాన్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా కాకినాడ పోర్టులను సందర్శించడం, కొన్ని రైసుమిల్లులను తనిఖీ చేయడం, పోర్టుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం వంటి చర్యలతో కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం ఎగుమతులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కొంతమంది వైసీపీ నేతలు కూటమి నేతలను ముందుంచి అక్కడక్కడా ఈ అక్రమ వ్యాపారాన్ని గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్నా- గతంలోలా వ్యవహారం నడవడం లేదు. పిఠాపురం, కాకినాడ రూరల్, జగ్గంపేట, తుని ప్రాంతాల్లో రేషన్‌బియ్యం వాహనాలు పట్టుబడుతున్నాయి.

సంచార కిట్లు..

నిత్యం కొన్నివేలాది వాహనాల్లో బియ్యం ఎగుమతులు జరుగుతుంటాయి. అందులో రేషన్‌బియ్యం ఏవి?, సాధారణ బియ్యం ఏవి? అనేది తేలాలంటే వాటిని సంబంధిత టెక్నికల్ సిబ్బంది వచ్చి శాంపిల్స్ తీసుకువెళ్లి పరీక్షించి తేల్చాలి. ఇలాంటివి సులభంగా తెలుసుకునేలా సంచార ర్యాపిడ్ కిట్లను అందుబాటులోకి తెచ్చింది. మన జిల్లాకు సంబంధించి 28 కిట్లను జిల్లా పౌరసరఫరాలశాఖ కార్యాలయానికి వచ్చినట్టు పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ దేవుల నాయక్ ఒక 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు.వీటి వినియోగంపై సివిల్ సప్లయిస్ విభాగంలోని డిప్యూటీ తహసీల్దార్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక వాటిని సంబంధిత అధికారులు, సిబ్బందికి అందజేస్తామని వివరించారు. ఈ ఎంఆర్‌కే కిట్లలో పొటాషియం థయోసైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయి. పీడీఎస్ బియ్యంపై ఈ ద్రావణాలు చల్లితే అవి ఎరుపురంగులోకి మారతాయి. అప్పుడు వాటిని సులభంగా గుర్తించే వీలుంటుంది.

ఒక్క బాక్స్ ధర రూ.34 వేలు

ఇది 240 షాట్స్ బాక్స్. దీనిపై ధర చూస్తే గుండె గుబేల్‌మంటుంది. ఎందుకంటే బాక్స్‌పై ఎమ్మార్పీ ధర ఎంతో తెలుసా రూ.34 వేలు. దానిని రూ.5 వేల వరకూ విక్రయిస్తున్నారు. రిటైల్ వర్తకుడికి రూ.4 వేల ధర పడినా.. హోల్‌సేల్‌లో రూ.3వేలు మించి ఉండదు.



డబ్బాపై రూ.500..ధర రూ.120

కాకరపువ్వొత్తుల డబ్బాపై రూ.500 ధర ముద్రితమైతే రూ.120కి విక్రయిస్తారు. అసలు ధర కంటే 100 రెట్లకుపైగా ఎమ్మార్పీని ముద్రిస్తున్నారు. షాపుల వారు మాత్రం ఉదారంగా 70 శాతం వరకూ డిస్కౌంట్ అంటూ వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్నారు.



దీపావళి..మోళీ!



- ఎమ్మార్పీ చూస్తే గుండె గుబేల్
- ఇష్టానుసారం బాణసంచా ధరలు
- మోసపోతున్న కొనుగోలుదారులు
- తెల్లకాగితాల ముక్కలే బిల్లులు

(సామర్లకోట, రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

దీపావళి..ధరల మోళీ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి గట్టిగానే పేలింది. ఇష్టానుసారం జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. దీపావళి రోజున బాణసంచా అమ్మకాల్లో వినియోగదారుడు మోసపోయినంతగా మరే కొనుగోలులోనూ జరగదేమో.ఒక వైపు ధరలు మండిపోతుంటే దానికి ఎమ్మార్పీ బురిడీ తోడవుతోంది. దీంతో జనం జేబుల నిండా డబ్బులు తీసుకెళ్లినా సంచి నిండా టపాసులు రావడం లేదు.సందట్లో సడేమి యాగా నాసిరకం,లోకల్ తయారీ సరు కును యథేచ్ఛగా విక్రయించేస్తు న్నారు. దీపావళి మందుగుండు విషయంలో వినియోగదా రులు మోసపోతున్నా పట్టించుకునే నాథుడే కానరాకపోవడం మోళీలో విశేషం.

ఇష్టానుసారం ఎమ్మార్పీ

సాధారణంగా ఏ వస్తువు కొన్నా వాటిపై ముద్రిత గరిష్ఠ చిల్లర ధర(ఎంఆర్పీ) ప్రకారమే అమ్ముతున్నామని దుకాణ దారులు హరాందాగా చెబుతుంటారు.ఆ ఎమ్మార్పీని మన కళ్లకు చూపిస్తారు.అయితే దీపావళి టపాసుల విషయంలో ఎమ్మార్పీ సహేతుకంగా ఉండదు.ఎంత బేరమాడినా వినియోగదారుడి జేబుకు చిల్లు తప్పదని చెప్పవచ్చు.ఎమ్మార్పీని ఇష్టానుసారం ముద్రిస్తున్నారు. టపాసుల్లో సుమారు 20 శాతం పెద్ద కంపెనీల తయారీ సరుకు ఉంటే మిగతా దంతా లోకల్ తయారీ ఉంటుంది. వీటిపై ధరలు ఇష్టానుసారం ముద్రిస్తుంటారు.

ధరల పట్టికలుండవ్

మార్కెట్‌లో ఏ వస్తువులు విక్రయిస్తున్నా ధరల పట్టికలను ప్రదర్శించాలి. దీపావళి బాణసంచా అమ్మకాలు మూడు రోజులు గట్టిగా జరుగుతాయి. బాణసంచాలో కాకరపు వ్వొత్తులు, మతాబులు, చిచ్చుబుడ్లు, విష్ణు, భూ చక్రాలు,పాము బిళ్లలు, అగ్గిపెట్టెలు, తాళ్లు, లక్ష్మీ అవుట్లు వంటి వాటిని ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. కాస్త డబ్బులు ఎక్కువగా వెచ్చించే వాళ్లు షాట్‌లు, పేల్చుడు జువ్వలు, రంగురంగుల లైటింగ్, శబ్దం ఎక్కువగా వచ్చే మందుగుండు కొంటారు.మొత్తం కలిపి సుమారు 15 రకాల టపాసులు ఉంటాయి.అయితే వీటినే రకరకాల కంపెనీలు తయారు చేస్తుండడంతో ఆకర్షణీయమైన డబ్బాల్లో ఓ 200 రకాలు ఉన్నట్టుగా కనబడతాయి. పైగా ఒక షాపు దగ్గర ఉన్న ధరలు మరో షాపులో ఉండవు. ఎవరిష్టానుసారం వారు విక్రయిస్తారు. తెల్లకాగితం ముక్కలే బిల్లులుగా ఇస్తారు.. నాసిరకం బాణసంచా ఆకర్షణీ యమైన ప్యాకింగ్‌లో ఉండడం, వాటిపై మార్జిన్ ఎక్కువగా ఉండడంతో వాటి అమ్మకాలనే దుకాణదారులు ప్రోత్సహిస్తుం టారు.ఒక జిల్లాలో మూడు రోజుల్లో సుమారు రూ.50 కోట్ల అమ్మకాలు జరిగా యనుకుంటే జనం ఏ మేరకు నష్టపోతున్నారో లెక్కలు వేస్తే గుండె పేలడం ఖాయం.





జనావాసాల మధ్య విషసర్పాలు కనిపిస్తే బెంబేలెత్తిపోతారు... ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతుంటారు... అందుబాటులో స్నేక్ క్యాచర్స్ నెంబర్లు ఉంటే సమాచారం ఇస్తారు.... కాస్త ప్రమాదకరం అని భావిస్తే ఏదోలా వాటిని హతమార్చేందుకు యత్నిస్తారు. కొందరైతే ప్రమాదకర విషసర్పాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే ఇటీవలి కాలంలో జిల్లాలో పాముకాటు బాధితులు కూడా పెరిగారు. అటువంటి ఇబ్బందులను తొలగించేందుకు కాకినాడ జిల్లా అటవీ శాఖ అధికారులు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు.



- విష సర్పాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఆలోచన
- స్నేక్ రెస్క్యూవర్స్‌గా మారే వారికి శిక్షణ
- ప్రత్యేక యాప్ రూపకల్పనకు కాకినాడ జిల్లా అటవీ శాఖ ప్రణాళిక

స్నేక్ లవర్స్

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో అంతంతమాత్రంగా ఉన్న స్నేక్ రెస్క్యూవర్స్ (స్నేక్ లవర్స్) సంఖ్యను పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అరుదైన జాతి సర్పాలు అంతరించిపోకుండా వాటిని సంరక్షించి, జనావాసాలకు దూరంగా అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టేలా, అటు సర్పాలకు, ఇటు ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుండా ఉండేలా.. ఔత్సాహిక స్నేక్ లవర్స్‌కు శిక్షణ ఇచ్చేలా ఓ సరికొత్త కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. సర్పాలపై ప్రజలకు అవగాహన కలిగించే రీతిలో త్వరలో ఓ యాప్‌ను అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

జిల్లా అటవీ శాఖాధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.రామచంద్రరావును కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన స్నేక్ రెస్క్యూవర్ నరాల శివ (స్నేక్ శివ) ఇటీవల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విషసర్పాల విషయమై ఇద్దరూ చర్చించారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారి రామచంద్రరావు మాట్లాడుతూ విష సర్పాల విషయంలో ప్రజలను అప్రమత్తం చేసేలా, వాటిపై ప్రజలకు అవగాహన కలిగించేలా త్వరలో ఓ యాప్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఈ తరహా యాప్ ఎక్కడా అందుబాటులో లేదని, తొలిసారిగా కాకినాడ జిల్లా నుంచే ప్రయోగాత్మకంగా యాప్ రూపకల్పనకు ముందడుగు వేస్తున్నట్టుగా వెల్లడించారు.



ఈ యాప్‌లో సర్ప జాతుల పేర్లు, విషపూరితమైనవి ఏవి? పాముకాటు నివారణకు ఏయే చర్యలు తీసుకోవాలి? స్నేక్ యాంటీ వీనమ్ దొరికే ప్రాంతాలు, ఏయే రకమైన సర్పాలతో ప్రమాదం? పాముకాటు విరుగుడు మందుల పేర్లు... ఇలా అన్ని వివరాలను వాటిలో పొందుపరుస్తామని తెలిపారు.



అటవీ శాఖాధికారి రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసిన శివ

ఔత్సాహికులకు ప్రత్యేక శిక్షణ

డీఎఫ్‌వో రామచంద్రరావు

పాములను సంరక్షించాలనే ఉత్సాహం, వాటి బారి నుంచి ప్రజలను రక్షించాలనే ఆసక్తి ఉన్న వారు తమను సంప్రదిస్తే వారికి స్నేక్ రెస్క్యూవర్ నరాల శివలాంటి వారితో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తాము. స్నేక్ రెస్క్యూవర్స్‌గా సమాజానికి పరిచయం చేస్తాము. త్వరలో తాము రూపొందించబోయే యాప్‌లో స్నేక్ రెస్క్యూవర్ (పాముల ప్రేమికులు) వలంటీర్ల నంబర్లను కూడా అందుబాటులో ఉంచుతాము. వారిని సంప్రదిస్తే రెస్క్యూ సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుంటారు. స్నేక్ లవర్స్ ఎవరైనా స్వచ్ఛందంగా వలంటీర్లుగా పనిచేయాలనుకుంటే 9154014499, 7702089479 నెంబర్లను సంప్రదించాలి.

పేట కాలువ డ్రైన్‌పై కల్వర్టు తొలగింపు

సర్పవరం జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ రమణయ్యపేట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పేట కాలువ డ్రైన్‌పై నిర్మిస్తున్న కల్వర్టును డ్రైనేజీ శాఖ అధికారులు తొలగించారు. తిమ్మాపురం, అవంతినగర్, మారుతీనగర్, రేపాక గార్డెన్, రమణయ్యపేట జన చైతన్య కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు, వర్షం నీరు పేటకాలువ, ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వర్షం నీరు, మురుగునీరు ముందుకెళ్లే అవకాశం లేకపోవడంతో రేపాక గార్డెన్, గోకుల్ గార్డెన్ తదితర కాలనీలు ముంపు బారిన పడి స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల పేట కాలువ డ్రైన్ తవ్వి కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ బ్రిడ్జి నిర్మిస్తే తిమ్మాపురం పరిసరాల్లోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతాయని, పనులు నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పేట కాలువ డ్రైన్ మీదుగా వర్షం, వరద నీరు ముందుకు వెళ్లే అవకాశం లేక సమీపంలోని కాలనీలు నీట మునిగాయి. దీంతో ప్రజల ఇబ్బందులపై సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ డ్రైనేజీ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ శాఖ ఏఈ వరప్రసాద్ సిబ్బందితో వచ్చి ముంపునకు గురైన రేపాక గార్డెన్, గోకుల్ గార్డెన్‌తో పాటు పలు కాలనీలను పరిశీలించారు. అనంతరం మురుగునీటి ప్రవాహానికి అవరోధంగా ఉన్న కల్వర్టు నిర్మాణం కోసం అడ్డుగా వేసిన బండ్‌ని తవ్వించి, మురుగునీరు బయటకెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

నడకుదురు వృద్ధాశ్రమంలో దీపావళి వేడుక

కరప, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నడకుదురులోని జనావళి వృద్ధాశ్రమంలో ఆదివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. దేవదాయ శాఖ ఆర్జేసీ, సింహాచలం దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావు సూచన మేరకు ధర్మ రక్షా సమితి అధ్యక్షుడు డీహెచ్‌వీ సాంబశివరావు సమక్షంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు, దీపావళి సామాన్లు, పండ్లు, మిఠాయిలు అందజేసి భోజన వసతి కల్పించారు. వృద్ధుల సమక్షంలో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. త్రినాథరావు ఆధ్వర్యంలో గత 17 ఏళ్లుగా ఇక్కడ దీపావళి వేడుకలు జరుగుతున్నట్టు సాంబశివరావు తెలిపారు. మాజీ వార్డెన్ ఎంవీ నరసింహమూర్తి, ఆశ్రమ నిర్వాహకుడు మందపల్లి శ్యామ్, ఈవో వడ్డాది సత్తిబాబు, చీర్ల శ్రీనుబాబు, వెంటూరి కృష్ణ, దేవు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాడలో కాంగ్రెస్ సంతకాల సేకరణ

కొత్తపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యుడు ఎంఎం పళ్లంరాజు ఆదేశాల మేరకు పిఠాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మాదేపల్లి సత్యానందరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పాడలో ఓట్ చోర్.. గద్దె చోడ్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ చేస్తున్న దేశద్రోహ కార్యక్రమాలను ప్రజలకు వివరించి సంతకాలు సేకరించారు. కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ మేడిశెట్టి నారయ్యకాపు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎం.సూర్యప్రకాష్, కొత్తపల్లి మండల శాఖ చైర్మన్ బులిపే జయరాజు, బీసీ విభాగం నియోజకవర్గ చైర్మన్ వానపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంపునీరు తొలగించాలని ఆందోళన

పిఠాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల ముందు నిలిచిపోయిన ముంపు నీటిని తొలగించాలంటూ పట్టణంలోని జగ్గయ్య చెరువు కాలనీ పాత ఎక్సైజ్ స్టేషన్ ప్రాంత ప్రజలు ఆదివారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. గృహాల్లోని వాడుక నీరు వెళ్లే మార్గాలు లేవని, ఏ మాత్రం వర్షం కురిసినా రహదారులు పూర్తిగా ముంపునకు గురై బయటకు రావడానికి మార్గం ఉండట్లేదని వారు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీటితో సహవాసం చేయాల్సి వస్తోందన్నారు. దోమల బెడద, దుర్గంధంతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.



నిర్లక్ష్యం చేస్తే చిమ్మ చీకటిని ఆహ్వానించినట్లే! ముందు జాగ్రత్తలు పాటించాలి



కాకినాడ సాలిపేట ఏడీఎఫ్‌వో వి.సుబ్బారావు



కాకినాడ క్రైం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నరకాసుర వధకు ప్రతీకగా జరుపుకునే వెలుగులు విరజిమ్మే దీపావళి పండుగ వచ్చేసింది. మిరుమిట్లు గొలిపే వెన్నెల కాంతులు వికసించనున్నాయి. అయితే ఏమాత్రం నిర్లక్ష్యం, అశ్రద్ధ చేసినా ఆయా కుటుంబాలను చిమ్మ చీకట్లు కమ్ముకునే అవకాశాలు లేకపోలేదు. ఇందుకు గత చేదు జ్ఞాపకాలే నిదర్శనం. ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అగ్నిమాపక శాఖ కాకినాడ సాలిపేట ఏడీఎఫ్‌వో వి.సుబ్బారావు సూచించారు. ఆయన కొన్ని ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు.



- టపాసులు కాల్చే సమయంలో నైలాన్, సింథటిక్ వంటివి కాకుండా కాటన్, బిగుతుగా ఉండే దుస్తులు వేసుకోవాలి.
- బాణసంచా కాల్చే విషయంలో పిల్లలను ఒంటరిగా వదలకూడదు. ఉత్సాహంలో వారు చేసే తప్పులు ఒక్కోసారి ప్రమాదాలకు దారితీస్తాయి. ఎవరో ఒకరు పెద్దవారు కచ్చితంగా వారి పక్కనే ఉంటూ వారిని గమనిస్తూ ఉండాలి.
- ఇంటి వెలుపల మాత్రమే టపాకాయలను కాల్చాలి. సగం కాలిన వాటిని తిరిగి వెలిగించేందుకు ప్రయత్నించరాదు.
- మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి, దుస్తులు వంటివి లేకుండా జాగ్రత్త పడాలి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఒక బకెట్ నిండా నీరు, ఇసుక సిద్ధం చేసుకోవాలి. ఒకవేళ మంటలు ఎగసిపడితే పొడి ఇసుక లేదా నీటితో ఆర్పాలి.
- ముఖ్యంగా గుడిసెలు, గడ్డివాములు, పెట్రోలు బంకులు వంటి వాటికి దూరంగా బాణసంచా కాల్చాలి.
- ప్రమాదవశాత్తు అగ్నికీలలు దుస్తులపై పడితే నేలపై పడి దొర్లాలి.



- బాణసంచా విక్రేతలు నిబంధనలకు వ్యతిరేకంగా షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అగ్నిమాపక, పోలీసు శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సావరం గ్రామంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఈ నెల 8వ తేదీన జరిగిన భారీ విస్ఫోటనంలో 10 మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాణసంచా తయారీ కేంద్రాలు, విక్రయ దుకాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.



కాకినాడ జిల్లాలో ఫైర్ స్టేషన్లు వాటి ఫోన్ నెంబర్లు



ఫైర్ స్టేషన్	ల్యాండ్‌లైన్	మొబైల్
కాకినాడ (సాలిపేట)	08842374572	9963726854
కాకినాడ (జగన్నాథపురం)	08842374592	9963726902
పెద్దాపురం	08852241299	9963726982
ప్రత్తిపాడు	08868246709	9963727769
జగ్గంపేట	08852233388	9603727995
పిఠాపురం	08869251501	9963727859
తుని	08854253601	9963727194

జిల్లాలో ఎక్కడైనా ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే పై నెంబర్లకు ఫోను చేయాలని ఏడీఎఫ్‌వో సూచించారు.

ఫెన్సింగ్‌ను అమ్మాయిలూ నేర్చుకోవాలి

- కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్
- ముగిసిన 12వ ఏపీ సబ్ జూనియర్ అండర్-14 బాలురు, బాలికల ఫెన్సింగ్ పోటీలు



విజేతలను అభినందిస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాసు

సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అమ్మాయిలు కరాటే, టైక్వాండో, వంటి క్రీడలతో బాటు ఫెన్సింగ్ క్రీడను నేర్చుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. సామర్లకోట ఏడీబీ రోడ్డులోని లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో రెండు రోజులు నిర్వహించిన 12వ రాష్ట్ర సబ్ జూనియర్ అండర్-14 బాలురు, బాలికల ఫెన్సింగ్ క్రీడా పోటీలు ఆదివారం ముగిసాయి. ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తోపాటు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు), జనసేన జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీఎస్వీ కృష్ణమోహన్, వి.నాగేశ్వరరావు, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, స్కూల్ కార్యదర్శి దీపక్‌రెడ్డి, డైరెక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి ప్రసంగించారు. ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ ఫెన్సింగ్ క్రీడ ప్రాధాన్యతను వివరించారు. సుగుణారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలను అత్యంత పారదర్శకతతో నిర్వహించామన్నారు. అండర్-14 విభాగంలో 13 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. వ్యక్తిగత, జట్టు విభాగాల్లో ఫాయిల్, సేబర్, ఈపీ కేటగిరీల్లో పోటీలు నిర్వహించామన్నారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ ప్రథమ స్థానం కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానాన్ని పశ్చిమ గోదావరి జిల్లా, తృతీయస్థానాన్ని తూర్పు గోదావరి జిల్లా కైవసం చేసుకున్నాయన్నారు. కాగా ఈ పోటీల్లో లక్ష్య స్కూల్లో చదువుతున్న



నల్లమిల్లి శేషురిషిత్‌రెడ్డి, కె.చైత్రిక్ సహర్షరెడ్డి, ఎం.మనీష్, ఎస్.అప్తి వర్షిక శేఖర్, ఎస్.భావ్య సహజరెడ్డి, టి.సితార, బి.లక్ష్మీకృతిక, ఎల్.బృహతీఖడ్గ, ఎం.సౌమ్య, ఎ.వర్షిక, బి.జానకి, జె.పరిణీతి, బంగారు, రజత పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. సెబర్ విభాగంలో రిషిత్‌రెడ్డి బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్టు సుగుణారెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రిన్సిపాల్ వందనబొహ్రా అభినందించారు.

గోదావరి జిల్లాలు బీజేపీకి అడ్డా

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



లక్ష్మీప్రసన్న దంపతులను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): 'గోదావరి జిల్లాలు బీజేపీకి అడ్డా... ఇక్కడ 27 శాతం ఓటింగ్ ఉంది... అనేక గెలుపులు నమోదు చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో ఉంది' అని ఆ పార్టీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ అన్నారు. కాకినాడలో ఆదివారం జరిగిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీప్రసన్న అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రతిపక్షాలు ఊహించని ఫలితాలను బీజేపీ గతంలో నమోదు చేసిందన్నారు. పార్టీలో పదవులు అలంకారం కాదని, ఒక బాధ్యత అన్నారు. ప్రధాన కార్యదర్శి పదవిలో వున్న వారికి పని భారం అధికంగానే ఉంటుందని, అటువంటి బాధ్యతను లక్ష్మీప్రసన్నకు అప్పజెప్పామన్నారు. ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ బ్రాహ్మణులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. లక్ష్మీప్రసన్న దంపతులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, పాకా సత్యనారాయణ, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, నాయకులు వేటుకూరి సూర్యనారాయణరాజు, నిర్మలాకిషోర్ పాల్గొన్నారు.



సామర్లకోటలో ఘన స్వాగతం

సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు సామర్లకోట రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం లభించింది. ఆయనకు బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి, ఆ పార్టీ నాయకుడు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర సిల్కు కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు నాగగోవిందు, బొలిశెట్టి రామ్‌కుమార్, పోతుల ప్రభాకర్, సుంకవిల్లి బాపిరాజు, వల్లూరి బుల్లియ్య, విత్తనాల వెంకటరమణ, పెంకే పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

కోరింగ రోప్‌వే బ్రిడ్జి పరిశీలన



అధికారులు, నాయకులతో మాట్లాడుతున్న ఎంపీ హరీష్‌మాధుర్

తాళ్లరేవు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలోని పాత కోరింగ రోప్‌వే బ్రిడ్జిని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ ఆదివారం పరిశీలించారు. వంతెన మరమ్మతులపై అధికారులు, నాయకుల బృందంతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మరమ్మతులకు మొదటి విడతగా రూ.20లక్షలు మంజూరయ్యాయని, పూర్తి కావాలంటే మరో రూ.40 లక్షలు కావాలన్నారు. శాశ్వత వంతెన నిర్మాణానికి రూ.13 కోట్లు అవసరమవుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, టీడీపీ మండల కార్యదర్శి డి.వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి బాబి, పొన్నమండ రామలక్ష్మి, వెంటపల్లి ఉమామహేశ్వరి, పినపోతు సోమరాజు, చంటి, చంద్రాల ఆదినారాయణ, జవ్వాది తాతాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్తీకంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు

గిరిప్రదక్షిణ రోజున ఉదయం పల్లకీసేవ, మధ్యాహ్నం సత్యరథం

అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఈవో

అన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధికి కార్తీకమాసం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు ఈవో వీర్ల సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పర్వదినాల్లో ఒంటిగంట నుంచి వ్రతాలు, సర్వదర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ఎక్కిడికక్కడ వన్‌వే మాదిరి వాహన రాకపోకలు కొనసాగుతాయన్నారు. రద్దీరోజుల్లో పశ్చిమ రాజగోపురం వద్ద హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి లోపల వ్రతమండపాలు ఖాళీఅయిన తరువాతనే కంపార్టమెంట్‌లలో వేచిఉన్న వారిని లోపలకి పంపుతామని దీని వల్ల తోపులాటలకు ఆస్కారం లేకుండా ఉంటుందని ఈవో తెలిపారు. కార్తీకమాసంలో సత్యదేవుడి గిరిప్రదక్షిణ, తెప్పోత్సవం తదితర ముఖ్యమైన కార్యక్రమాలను అనుకున్న సమయానికి ప్రారంభిస్తామన్నారు. కార్తీక పౌర్ణమి రోజున (నవంబరు 5) గిరిప్రదక్షిణ జరగనుందన్నారు. ఉదయం 8.30కి సత్యదేవుడి పల్లకీలో రత్నసత్య గిరిలు చుట్టూ ప్రదక్షిణ ఉంటుందని.. భక్తులతో మధ్యాహ్నం రెండుగంటల నుంచి సత్యరథం ప్రారంభమవుతుందని సుమారు 1.50 లక్షల మంది భక్తులు విచ్చేస్తారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వామివారి తెప్పోత్సవం నవంబరు 2న జరుగుతుందని, ఆ రోజు సాయంత్రం 5.30కి తులసిధాత్రి పూజను నిర్వహించి రాత్రి 7గంటలకు పంపాసరోవరంలో నౌకావిహారం నిర్వహిస్తామన్నారు. వేడుకలకు సంబంధించి విస్తృతప్రచారం గావించినట్టు ఈవో తెలిపారు. సమావేశంలో ఏఈవోలు కృష్ణారావు, అనకాపల్లి ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

సామర్లకోటలో కుంభవృష్టి

- భారీ వర్షంతో పట్టాలపైకి నీరు
- స్తంభించిన రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ
- పలు రైళ్లు ఆలస్యం
- పనుల్లో అధికారులు నిమగ్నం


సామర్లకోటలో భారీ వర్షానికి రైల్ల పట్టాలపైకి చేరిన నీరు

సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోటలో వర్షం కుంభవృష్టిగా కురిసింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షానికి లోతట్టు, మెరక ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పలు కాలనీల్లో ఇళ్లల్లోకి నీరు చేరింది. భారీ వర్షానికి ఏడీబీ రోడ్డు మీదుగా వరద నీరు పెద్ద ప్రవాహంలా వీర్రాజునగర్, ఎఫ్‌సీఐ గోదాములు, సత్యనారాయణపురం మీదుగా ఆదివారం తెల్లవారుజాము నుంచి రైలు పట్టాలపైకి చేరింది. రైల్వే స్టేషన్‌లోని ఐదు ట్రాక్‌లపై అడుగు ఎత్తున నీరు నిలిచిపోయింది. దీంతో రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ స్తంభించింది. రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ఔటర్ సిగ్నల్ వద్ద రైళ్లను నిలుపుదల చేసి రైల్వే సిబ్బంది సహాయం తో స్టేషన్‌కు తీసుకువచ్చి తిరిగి పంపే ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఆదివారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు సుమారు 14 గంటల పాటు విజయవాడ, విశాఖ వైపు రైళ్లు 10-20 నిమిషాల ఆలస్యంతో రాకపోకలు సాగించాయి. ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మరోవక్క రైల్వే ట్రాక్‌పైకి వరద నీరు చేరకుండా నియంత్రించేందుకు రెండు ఎక్స్‌కవేటర్ల సహాయంతో అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. పెద్దపులి చెరువు, మట్టపల్లివారి చెరువు, సంపంగి తోట చెరువులు పూర్తిగా నీటితో నిండాయి. ఆ నీరు ఎగువ ప్రాంతాల నుంచి చేరడంతో ఎఫ్‌సీఐ తూముల నుంచి డీఎస్‌పి క్వార్టర్స్ తూముల మీదుగా గోదావరి కాలువలోకి మళ్లించేందుకు రైల్వే అధికారులు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఆదివారం రాత్రికి కూడా రైల్వే స్టేషన్‌లోని ఐదు ట్రాక్‌లపై వరద నీరు పూర్తిస్థాయిలో తొలగిపోలేదు. వర్షాలు తగ్గుముఖం పడితే సోమవారం తెల్లవారుజాము నాటికి నీటిని తొలగించే చర్యలు పూర్తవుతాయని సామర్లకోట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎం.రమేష్ 'ఆంధ్ర జ్యోతి'కి తెలిపారు. ఇటీవల ఆరేళ్లలో కురిసిన వర్షాలకు ట్రాక్‌పైకి ఇంతలా నీరు చేరిన దాఖలాలు లేవని అధికారులు చెప్తున్నారు. జిల్లాలోనే అత్యధికంగా సామర్లకోట మండలంలో 132.4 మి.మీ. వర్షపాతం నమోదైందని మండల గణాంకఅధికారి ప్రసాద్ చెప్పారు.


రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలిస్తున్న సిబ్బంది

'లోవ'కు పోటెత్తిన భక్తులు

రూ.2.61 లక్షల ఆదాయం


ప్రత్యేక అలంకరణలో తలుపులమ్మ

తుని రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం కాకినాడ జిల్లాలోని తలుపులమ్మ లోవ దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కావడంతో వేకువజాము నుంచే భక్తులు రాక ఆరంభమైంది. వేలాదిగా వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సమీపాన ఉన్న కాటేజీలు, తోటల్లో వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. వివిధ విభాగాల ద్వారా మొత్తం రూ.2,61,779 ఆదాయం వచ్చినట్టు ఈవో విశ్వనాధరాజు తెలిపారు.


క్యూలో బారులు తీరిన భక్తులు

బంగారు చీరలో...

అన్నపూర్ణాదేవి

మండపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో బూరుగుంట చెరువు వద్ద ఉన్న అన్నపూర్ణా దేవి బంగారు చీరలో దర్శనమిచ్చారు. దీపావళి సందర్భంగా 3 రోజుల పాటు అమ్మవారికి బంగారు పూత పూసిన చీరతో అలంకరించడం ఇక్కడ ప్రతిఏటా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.


మండపేటలో బంగారు చీరలో దర్శనమిస్తున్న అమ్మవారు

పూలమార్కెట్‌కు దీపావళి శోభ

కడియం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా కడియపులంక అంతర్‌రాష్ట్ర పూలమార్కెట్ దీపావళి శోభను సంతరించుకుంది. పండుగ సందర్భంగా లక్ష్మీదేవి పూజతో పాటు కార్తీకమాసం ఆరంభంతో అయ్యప్పస్వాములు, శివమాలధారులు పూల కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది.



సందడిగా మారిన కడియపులంక పూలమార్కెట్ దృశ్యాలు

కడియపులంక అంతర్‌రాష్ట్ర పూలమార్కెట్‌లో ధరలు ఇలా....

చామంతి(కిలో) రూ.150-250
తెలుపు చామంతి(కిలో) రూ.250
నీలం చామంతి(కిలో) రూ.150- 200
వైట్‌స్నోబాల్ చామంతి(కిలో) రూ.400
పసుపు బంతి(కిలో) రూ.100
ఎరుపుబంతి(కిలో) రూ.100
కలకత్తాబంతి(కిలో) రూ.100
లిల్లీ(కిలో) రూ.150
గులాబీ (100 పూలు) రూ.150
డచ్ (20పూలు) రూ.300
కనకంబరం (బారు-1) రూ.200
చిట్టిగులాబీ(కిలో) రూ.200
సెంటు గులాబీ(కిలో) రూ.200
కాగడాలు(కిలో) రూ.1,500
జాజులు(కిలో) రూ.1,000-రూ.1300
మల్లెలు(కిలో) రూ.2,000

ఆయుర్వేదం పూర్వీకులు ఇచ్చిన సంపద

ఆయుర్వేద వైద్యుడు గోపాలన్ రవీంద్రన్

'శ్రీ ప్రకాష్'లో ధన్వంతరి జయంతి


గోపాలన్ రవీంద్రన్‌ను సన్మానిస్తున్న ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు

తుని రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేటలోని శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ధన్వంతరి జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు ఆధ్యాత్మిక వేత్త, ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు, ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ కన్నాలయం గోపాలన్ రవీంద్రన్ హాజరయ్యారు. శ్రీ ప్రకాష్ ఆయుష్ రీసెర్చ్ ట్రస్టు వ్యవస్థాపకుడు సీహెచ్‌వీకే.నరసింహారావు, రామసీత దంపతులు ఆధ్వర్యంలో వేద పండితులు ధన్వంతరి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. కన్నాలయం గోపాలన్ రవీంద్రన్‌ను చాగంటి కోటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీంద్రన్ మాట్లాడుతూ ఆయుర్వేదం పూర్వీకులు ఇచ్చిన గొప్ప సంపద అని, మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి దారి చూపే దిక్సూచిగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు కూడా నేడు ఆయుర్వేద వైద్య ఆవశ్యకతను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. చాగంటి కోటేశ్వరరావు పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. సుప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా జ్ఞాన ప్రాప్తి కలుగుతుందన్నారు. గురు ప్రాముఖ్యతను వివరిస్తూ గురువు అనే వారు స్వార్థంలేని విద్య అని విద్యార్థులు ఉన్నత స్థితికి చేరడాన్ని గురువు ఒక దిక్సూచి అని కొనియాడారు. శ్రీ ప్రకాష్ వ్యవస్థాపకుడు నరసింహారావు మాట్లాడుతూ ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించిన వారిని సన్మానించడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆసుపత్రి ట్రస్టీ డాక్టర్ యు.ఇందూలాల్, సైకలాజికల్ కౌన్సిలర్ అపర్ణ శర్మ, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్ ప్రకాష్, ఆయుర్వేద చికిత్సాలయ సలహాదారుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రధాన వైద్యులు డాక్టర్ టి.రమేష్‌బాబు, డాక్టర్ ఏంఏ సుమయ్య, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో రయ్ రయ్...

బీచ్‌లో ఏటీవీ బైకులు

ఆనందం వ్యక్తం చేస్తున్న పర్యాటకులు



అంతర్వేది, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది పుణ్యక్షేత్రం ఆధ్యాత్మికం, పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. రానున్న కార్తీక మాసం పురస్కరించుకుని లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున బీచ్‌లో ఎనిమిది ఏటీవీ బైకులను స్థానికులు సిద్ధం చేశారు. ఒక్కొక్కటీ రూ.3లక్షల ఖరీదు కలిగిన ఈ బైకులు పెట్రోల్‌తో నడుస్తాయి. పర్యాటకులు బైకులపై చక్కర్లు కొడుతూ సముద్రపు కెరటాల అలలను ఆస్వాదిస్తున్నారు. దుబాయ్ వంటి దేశాల్లో ఇసుకలో నడిచే ఈ ఏటీవీ బైకులు అంతర్వేది సముద్ర తీరంలో ఏర్పాటు చేయడంపై పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కోనసీమ జిల్లా అంతర్వేది బీచ్‌లో ఏటీవీ బైక్ వద్ద ఫోజులిస్తున్న పర్యాటకులు, బీచ్‌లో సిద్ధంగా ఉన్న ఏటీవీ బైకులు

అంబాజీపేటలో టిఫిన్ హోటల్ సీజ్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రామయ్య


హోటల్‌ను సీజ్ చేసి నోటీసు అతికిస్తున్న అధికారులు

అంబాజీపేట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో ఫుడ్‌పాయిజన్ కారణంగా 20 మంది అస్వస్థతకు గురైన కారణంగా టిఫిన్ హోటల్‌ను సీజ్ చేసినట్టు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వై.రామయ్య తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న పట్టాభిరామయ్య హోటల్‌ను ఆయన తనిఖీ చేసి శాంపిల్స్‌ను సేకరించారు. ఈ హోటల్‌లో టిఫిన్ తిని 20 మందికి పైగా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం విధితమే. హోటల్‌లో మినపప్పు, పంచాదార, ఉప్పు, మంచినీటి శాంపిల్స్‌ను కాకినాడకు పంపించామని, శాంపిల్స్ నుంచి వచ్చిన నివేదికను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని రామయ్య తెలిపారు. ఆ ప్రాంతంలో ఉన్న చికెన్‌షాపు, కిరణా షాపులను తనిఖీ చేశారు. చికెన్ షాపు వద్ద అపారిశుధ్యంగా ఉండడంతో యాజమానికి నోటీసు జారీ చేశారు. లైసెన్సు లేని దుకాణ యజమానులు ఫుడ్‌సేఫ్టీ అధికారుల నుంచి సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు.

కుమారపురంలో అగ్నిప్రమాదం

రూ.5 లక్షల ఆస్తి నష్టం



కాలిపోయిన గృహోపకరణాలు

పిఠాపురం రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో రూ.5లక్షల ఆస్తి నష్టం సంభవించింది. గ్రామంలోని మెయిన్‌రోడ్డును అనుకుని ఉన్న ఇంట్లో పి.సుజాత, ఆమె కుటుంబసభ్యులు నివాసముంటున్నారు. తెల్లవారుజాము సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గృహోపకరణాలు అన్నీ కాలిపోయాయి. ప్రమాదాన్ని గుర్తించి సుజాత, తన కుమారుడు కుమార్తె, మనుమరాలితో బయటకు రావడంతో సురక్షితంగా బయటపడ్డారు. పిఠాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు.

పదిరోజుల క్రితం వివాహిత అదృశ్యం

పంటకాల్వలో మృతదేహం లభ్యం

పి.గన్నవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం పోతవరం గ్రామానికి చెందిన వివాహిత పదిరోజుల క్రితం అదృశ్యం కాగా పంటకాల్వలో శవంగా కనిపించింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పోతవరానికి చెందిన కోట లక్ష్మణరావుకు కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామానికి చెందిన పల్లవి (34)తో పదేళ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచి పిల్లలు పుట్టకపోవడంతో వారి మధ్య తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి. గొడవలు సమయంలో పల్లవి సోదరుడు, తల్లి భార్యభర్తలకు సర్ది చెప్పేవారు. ఈ క్రమంలోనే పల్లవి తల్లి ఇటీవల పోతవరం రాగా ఈనెల 10న తల్లిని తీసుకుని బిల్లకుర్రు వెళ్లింది. తల్లిని విడిచి తిరిగి పోతవరం బయలుదేరిన ఆమె ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం ఆమె సోదరుడు బొంతు తుక్కులయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఆదివారం ఉదయం 11.30 సమయంలో అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి విప్పర్తివారిపేట పంటకాల్వలో లభ్యమైన మహిళ మృతదేహాన్ని పల్లవిగా ఆమె సోదరుడు తుక్కులయ్య గుర్తించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు.

వివాహిత అదృశ్యంపై కేసు


అశ్విని (ఫైల్)


ముమ్మిడివరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దేవాలయానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటికి వెళ్లిన వివాహిత అదృశ్యమైంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం గాలింక గ్రామానికి చెందిన యాళ్ల అశ్విని (27) శనివారం ఉదయం గుడికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఇళ్ల వద్ద అశ్విని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినా ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆమె భర్త మహేష్ ఆదివారం ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ డి. జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆమె ఆచూకీ తెలిస్తే 9618955271, 9948471551, 9550329963కు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

పొల్లూరు జలపాతం వద్ద పర్యాటకుల సందడి



మోతుగూడెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న పొల్లూరు జలపాతం వద్దకు ఆదివారం పర్యాటకులు తరలివచ్చి సందడి చేశారు. దారాలమ్మ గుడి పిక్నిక్ స్పాట్, పొల్లూరు పవర్ ప్లాంట్ సందర్శించారు. తర్వాత పుష్ప బ్రిడ్జి, అనంతరం ఫోర్ బై రిజర్వాయర్, డొంకరాయి డ్యామ్‌ను పర్యాటకులు సందర్శించారు.

రంగులే.. గోదారిలే..



గోదావరి గట్టు..
అందులోను
సాయంత్రం.
సూర్యుడు
అస్తమించే
సమయం...
అప్పుడు రంగుల
వర్ణంగా మారిన
జలప్రవాహం...
చూసిన కన్నులకు
అందాలు సొంతం
-స్టాఫ్ ఫొటోగ్రాఫర్,
రాజమహేంద్రవరం

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కలెక్టరేట్ (కాకినాడ), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం జల్లూరు గ్రామానికి చెందిన బత్తిన వెంకటలక్ష్మి, శంఖవరం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కర్రి మణికంఠలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం విడుదలైంది. లబ్ధిదారులకు చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం



గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దుర్గాడ శివాలయంలో ఉమారామలింగేశ్వర స్వామికి మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామిని అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు పుష్పాలతో అలంకరించి సప్త హారతులు సమర్పించారు. సూర్య భగవానుడికి త్రిచ సౌర విధానంగా సూర్యనమస్కారాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సేవా సమితి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు

పిఠాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాడా కార్యాలయంలో సోమవారం జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేసినట్టు ప్రాజెక్టు డైరెక్టరు ఎ.చైత్రవర్షిణి తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుని దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె సూచించారు.

కాలుష్యరహిత దీపావళి జరుపుకోవాలి

రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు



సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వెలుగుల పండుగ దీపావళిని జిల్లా ప్రజలందరూ కాలుష్యరహితంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు కోరారు. జిల్లా ప్రజలందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిపై వెలుగు విజయం సాధించినట్లే ఈ దీపావళి మీ జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి, శ్రేయస్సు, విజయాలతో నిండిపోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

కాకినాడ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ సిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు విరజిమ్మాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆకాంక్షించారు. నగర ప్రజలకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి: ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళిని ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆకాంక్షించారు. సామర్లకోట-పెద్దాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన తాత్కాలిక బాణసంచా దుకాణాలను ఆయన టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు. చిరు వ్యాపారుల సౌలభ్యం కోసం వచ్చే ఏడాది నాటికి ఒక ప్రత్యేక మార్కెట్ యార్డు నిర్మిస్తామని తెలిపారు.

సంతోష దీపావళి కావాలి: ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళిని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులు అంతా కలిసి పండుగ చేసుకోవాలని ఆకాంక్షించారు.

సీఎం ప్రకటనపై ఎన్జీవోల హర్షం

కరప, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి కానుకగా నవంబరు నుంచి ఒక డీఏ పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై ఏపీ ఎన్జీవోల సంఘం కరప యూనిట్ ప్రతినిధులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. హెల్త్‌కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు 60 రోజుల్లో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామనడం, ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులపై వారంలో ఉత్తర్వులు జారీ చేస్తామనడం ఆయన పాలనా దక్షతకు నిదర్శనమని కొనియాడారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఈ స్థాయిలో చర్చలు జరిపి ఫలవంతం చేయడం సంతోషదాయకమన్నారు. చైల్డ్ కేర్ లీవ్‌పై సీఎం చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందన్నారు. హెల్త్‌కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం ముదావహమన్నారు. ఏపీ ఎన్జీవోల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌కు కరప యూనిట్ అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి, అసోసియేట్ అధ్యక్షుడు కె.వెంకటరత్నం, ఉపాధ్యక్షులు యు.వినోద్, ఎస్.ఫణిమురళీకృష్ణ, కె.నానిబాబు, కార్యదర్శి కె.కేశవరావు, సంయుక్త కార్యదర్శులు ఎస్.కిరణ్‌కుమార్, సీహెచ్ మణికుమార్, పి.వీరభద్రరావు, వి.కామేశ్వరి, కోశాధికారి కె.రాఘవకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

దీపావళి ముందస్తు సంబరాలు

పిఠాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భాష్యం స్కూలులో దీపావళి ముందస్తు సంబరాలు నిర్వహించారు. శ్రీకృష్ణ, సత్యభామ, నరకాసుర వేషధారణల్లో చిన్నారులు అలరించారు. నరకాసుర వధను ప్రదర్శించారు. సంప్రదాయ వేషధారణలో చిన్నారులు దీపాలు వెలిగించారు. ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు, ప్రైమరీ ప్రధానోపాధ్యాయురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కలెక్టరేట్ (కాకినాడ), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం జల్లూరు గ్రామానికి చెందిన బత్తిన వెంకటలక్ష్మి, శంఖవరం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కర్రి మణికంఠలకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం విడుదలైంది. లబ్ధిదారులకు చెక్కులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

చట్టాలు కోల్పోతే ఆదివాసీలకు మనుగడ ఉండదు

● ఆదివాసీ సంక్షేమ పరిషత్


కార్యక్రమంలో మాట్లాడుతున్న కుంజా శ్రీను

రంపచోడవరం, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు సంక్రమించిన చట్టాలు అమలు కాకుంటే భవిష్యత్‌లో ఆదివాసీలకు హక్కులు దూరం అవుతాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దిరిసినపల్లిలో ఆదివాసీ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసీలు తమ చట్టాలపై అవగా హన ఉండాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయకపోవడంవలన ఆదివాసీ భూములు, ప్రభుత్వ భూములు అన్యాక్రాం తం అవుతున్నాయని, అంతేకాక ఏజెన్సీ చట్టాలన్నింటికీ విద్య, ఉద్యోగ ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లన్నింటికి 1/70చట్టమే మూలాధార మన్నారు. ఆదివాసీలు ఐక్యమై చట్టాలు అమలుకోసం పోరాడాల్సిన అవసర ముందన్నారు. ఇప్పటికే ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెం.3 నాన్ ట్రైబల్స్ కుట్రల వలన రద్దుచేశారని, 1/70చట్టం కూడా కోల్పోతే ఆదివాసీ భవిష్యత్ తరాలకు మనుగడ ఉండదన్నారు. ఏజెన్సీలో చట్టాలను ఉల్లంఘించి అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారాలు చేసిన, భూఆక్రమణలకు పాల్పడిన సంబ ంధిత అధికారులకు క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, ఆదివాసీ పెద్దలు కారం పోతురాజుదొర, బేలెం చిన్నలదొర, బేలెం వెంకటలక్ష్మి, కారం రాంబాబు, కారం సుబ్బలక్ష్మి, బంధం మల్లమ్మ,జోగమ్మ, బేలెం బుల్లెమ్మ, కోసు వీరస్వామిదొర పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఇసుక లారీలను కదలనివ్వం

● ప్రధాన రహదారిపై లారీలను అడ్డుకున్న గ్రామస్థులు


ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

ఎటపాక, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరరీతిలో అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ, దుమ్ము, ధూళితో తరచూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇసుక లారీల రాకపోకలపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో ఆదివారం భద్రాచలం-చర్ల అంతరాష్ట్ర రహదారిపై, సరిహద్దులోని కన్నాయిగూడెం గ్రామంవద్ద ఇసుక లారీలను కదలనివ్వ బోమని అడ్డుకున్నారు. ఈనేపథ్యంలోనే గ్రామస్థులంతా ఏక మే ప్రధాన రహదారిపై ట్రాక్టర్, ఇతర వాహనాలతో ఇసుక లారీలను అడ్డుకున్నారు. దీంతో తెలంగాణలోని చర్ల ఇసుక ర్యాంపునుంచి ఇసుకలోడ్‌తో భద్రాచలం వైపు వస్తున్న ఇసుక లారీలు నిలిచాయి. గ్రామస్థులు సుమారు అరగంట పాటు ఇసుక లారీలను అడ్డుకోవడంతో ఈ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సుమారు 5 కిలోమీటర్ల మేర ఇసుక లారీలు నిలిచిపోయాయి. ఇసుక లారీలతో రహదారులు ధ్వంసం అవుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు.


ఏలేశ్వరంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు


గండేపల్లి మండలం జెడ్.రాగంపేటలో దుకాణాలు

బాణసంచా విక్రయాలతో మార్కెట్ కళకళ

ఏలేశ్వరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలతో ఆయా మార్కెట్లు కళకళలాడాయి. ఏలేశ్వరంలో ఆదివారం మార్కెట్ రద్దీగా కనిపించింది. బాణసంచా దుకాణానికి రూ. 4 లక్షల నుంచి 6 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు బాణసంచా దుకాణ యజమానులు తెలిపారు.

దుకాణాల వద్ద కన్పించని భద్రత

గండేపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జెడ్.రాగంపేట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయ దుకాణాల వద్ద భద్రతా చర్యలు తూతూ మంత్రంగా నిర్వహించడంతో అక్కడికి వచ్చిన కొనుగోలుదారులు భయాందోళన వ్యక్తం చేశారు. ఆయా దుకాణాల వద్ద కనీస భద్రతా ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

అధ్వానంగా మురికి కాలువ


శ్రీనూకాలమ్మతల్లి గుడి వద్ద అధ్వానంగా ఉన్న మురికి కాలువ

కోటనందూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కోటనందూరు గ్రామంలోని శ్రీనూకాలమ్మ తల్లి గుడి వద్ద ప్రధాన మురికి కాలువ అధ్వానస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు చూసినా తుప్పలతో నిండిపోయి మురుగునీరు రోడ్డు మీద పారుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కాట్రావులపల్లిలో కలిసిన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

జగ్గంపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1970-75 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కాట్రావులపల్లి కల్యాణ మండపంలో దీన్ని నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను వారు గుర్తు తెచ్చుకున్నారు. పూర్వ విద్యార్థులైన కాట్రావులపల్లి నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు (బుల్లబు), సర్పంచ్ పిట్ట సుగుణరావు, షేక్ జిన్నా, కొంగర వెంకటనారాయణ, ఏలేటి పద్మ ప్రసాద్, జల్లంగి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు

పిఠాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాడా కార్యాలయంలో సోమవారం జరగాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేసినట్టు ప్రాజెక్టు డైరెక్టరు ఎ.చైత్రవర్షిణి తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుని దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె సూచించారు.

బలోపేతం చేయాలి

ప్రత్తిపాడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో ఆర్టీఐ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లింగంపల్లి శివకుమార్ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వక్తలు మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన వివిధ అనుబంధ విభాగాల సభ్యులు తమ గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేలా కృషి చేయాలన్నారు.

అసంపూర్తిగా నిలిచిపోయిన మంగంపాడు పీహెచ్‌సీ నిర్మాణ పనులు


అసంపూర్తిగా ఉన్న మంగంపాడు పీహెచ్‌సీ భవనం

మోతుగూడెం, అక్టోబరు19 (ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండ లం బొడ్డగండి పంచాయతీ డొంకరాయి పరిధిలో ఉన్న మంగంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసంపూర్తిగా నిలిచిపోయింది. వివరాల్లోకి వెళితే.. 2022లో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఈ నిర్మాణం పనులు ప్రారంభించారు. దీనికి సుమారు కోటి 52 లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయించగా అన్‌లైన్ టెంబర్ ద్వారా తెలంగాణా రాష్ట్రానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. రూఫ్‌లెవెల్ వరకు నిర్మాణం చేపట్టినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు రూ.55లక్షలు వరకు అతని బిల్లు చెల్లించారు. తర్వాత నిర్మాణ పనులు నిలిపివేశాడు. బిల్లులు రావని తెలుసుకుని కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ఆపేశాడు. ఆర్అండ్‌బీ జేఈ ప్రదీప్ కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదు. తర్వాత కాంట్రాక్టర్‌కు నోటీసులు పంపించారు. అయినప్పటికీ ఏవిధంగా స్పందించలేదు. దీంతో మంగంపాడు పీహెచ్‌సీ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అయితే ఈ పీహెచ్‌సీ నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని తమకు వైద్యం ఎప్పుడు అందుతుందని గ్రామస్థులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

'కుండాడ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి'


గ్రామస్థులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

మారేడుమిల్లి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కుండాడ గ్రామం నుంచి జీఎం వలస జంక్షన్ వరకు చేపట్టిన రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ సీపీఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేశారు. కుండాడ పంచాయతీ పరిధిలో నాలుగు గ్రామాల్లో సుమారు 500కుపైగా కుటుంబాలు నివసిస్తున్నారని వీరి ప్రతి అవసరానికి మండల కేంద్రమైన మారేడుమిల్లి రావాల్సి ఉంటుందన్నారు. రెండేళ్ల క్రితం కుండాడ నుంచి జీఎం వలసజంక్షన్ వరకు చేపట్టిన రహదారి పనులు మెటల్వేసి సగంలోనే నిలిపివేశారని దీనివల్ల రాళ్లుపైకి లేచి వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారని దీనిపై అనేకసార్లు అధికారులకు వినతిపత్రం ఇచ్చినా స్పందించలేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఈ పనులు పూర్తిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోము దుర్గ, గ్రామస్థులు పాల్గొన్నారు.

'అర్హులైన నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి'

కూనవరం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రయార్టీ గ్రామాల అర్హులైన ప్రతి పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంటూర్‌తో సంబంధం లేకుండా కూనవరం మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ప్రతి గ్రామంలోని నిర్వాసితులకు పరిహారం అందించాలన్నారు. కట్ ఆఫ్ డేట్‌తో సం బంధం లేకుండా 18 సంవత్సరాలు వచ్చిన ప్రతిఒక్కరికీ పరిహారం చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరరావు మండల కార్యదర్శి బాబు బురయ్య, మండల కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాస్, ఆవుల ఉపేంద్ర, భోగ సుబ్బయ్య, సత్యనారాయణ, రామారావు, మురళీనాగరాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి కిరణ్

జగ్గంపేట

దీపావళి ముందస్తు సంబరాలు

పిఠాపురం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భాష్యం స్కూలులో దీపావళి ముందస్తు సంబరాలు నిర్వహించారు. శ్రీకృష్ణ, సత్యభామ, నరకాసుర వేషధారణల్లో చిన్నారులు అలరించారు. నరకాసుర వధను ప్రదర్శించారు. సంప్రదాయ వేషధారణలో చిన్నారులు దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు, ప్రైమరీ హెచ్‌ఎం అరుణ తదితరులు పాల్గొన్నారు.

43 బాణసంచా దుకాణాలు

ప్రత్తిపాడు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): దీపావళి పురస్కరించుకుని ప్రత్తిపాడు అగ్నిమాపక కేంద్రం పరిధిలో 43బాణసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, కిర్లంపూడి మండలాలు, పెద్దాపురం మండలం దివిలి, చంద్రబాబు పల్లిలలో 43దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో సర్కిల్ పరిధిలోని బాణసంచా దుకాణాల వద్ద భద్రతా చర్యలను ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు, తహశీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎస్ఐ లక్ష్మీకాంతం, ఫైర్ అధికారి శ్రీరాముడు పరిశీలించారు. దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల సూచించారు.

గ్రామ పంచాయతీలకు ఎల్‌ఈడీ లైట్ల బహూకరణ



ఎల్‌ఈడీ లైట్లు బహూకరిస్తున్న దృశ్యం

తొండంగి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఒంటిమామిడి దివిస్ ఫార్మా యూ నిట్-3 అధికారులు పలు గ్రామపంచాయతీలకు ఎల్‌ఈడీ లైట్లు బహూకరించారు. కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఒంటిమామిడి, దానవాయిపేట, ఏ.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు రూ.8.25 లక్షల విలువైన 290లైట్లను సంస్థ ప్రతినిధి బి.వాసుబాబు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు అందించారు. గ్రామాల్లో ఆధునిక మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు దివిస్ లేబొరేటరీ కృషిచేస్తుందని వాసుబాబు తెలిపారు. కార్యదర్శులు రాజబాబు, జి.రాము, వి.విశ్వాస్, సంస్థ ప్రతినిధులు జె.సతీష్ కుమార్, ఎన్.బాలకృష్ణ పాల్గొన్నారు.

అలరించిన 'యమ లోకంలో యమదొంగ'

ప్రత్తిపాడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ధర్మవరంలో గౌరీశంకర్ల 89వ వార్షికోత్సవ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక కళాకారులు ప్రదర్శించిన యమలోకంలో యమదొంగ కళాప్రదర్శన విశేషంగా ప్రేక్షకులను అలరించింది. యమ,ధర్మరాజులుగా చిలకాపల్లి వెంకటరమణ, నూలు నూకరాజు, దేవేంద్రుడుగా చిలకపల్లి శ్రీను, వాయుదేవుడుగా కొల్లు శివ, చిత్రగుప్తుడుగా జువ్వల సతీష్, జూనియర్ ఎన్టీఆర్‌గా కాశీ వెంకన్న, రంభ, ఊర్వశిలగా ఎడబిల్లి శివ, పుష్పలు, యమ భటులుగా సతీష్, శరణ్, సాయిలు నటించి మెప్పించారు.

రామాలయం అభివృద్ధికి తోడ్పడండి



ప్రత్తిపాడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు నరేంద్రగిరి కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి రామాలయం అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి తోడ్పాటునందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కాకినాడ తరలివెళ్లి ఎంపీ ఉదయ శ్రీనివాస్‌కు నరేంద్రగిరి కొండపై జరుగుతున్న రామాలయం, ఇతర నిర్మాణ పనులు వివరించారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ కోటా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో ప్రత్తిపాడు వర్తక సంఘం అధ్యక్షుడు అనంతపల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీకి చెందిన తేజోమూర్తుల సుబ్రహ్మణ్యం, పత్రి రమణ, వెలుగూరి హరేరాం, చిలకమర్తి వెంకట్రావు ఉన్నారు. మండలంలోని యుజేపురానికి చెందిన జనసైనికులు ఎంపీని కలిసి రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జనసేన పార్టీకి చెందిన వారికి అన్యాయం జరిగిందని గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.

కమ్యూనిటీ హాలు అభివృద్ధికి సహకరించండి

విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకుల వినతి



ఎమ్మెల్యే సత్యప్రభకు విజ్ఞప్తి చేస్తున్న విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు

ప్రత్తిపాడు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడులో అసంపూర్తి నిర్మాణాలతో నిలిచిపోయిన విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు విజ్ఞప్తి చేశారు. ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఉన్న బీవీఆర్ ఫంక్షన్‌హాల్‌కు విచ్చేసిన ఎమ్మెల్యేకు విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు ధర్నాల కోట శ్రీను, సింహాద్రి సూరిబాబు, ఇంజరపు శ్రీధర్, గొండుమళ్ళ చిట్టియ్య సమస్యను వివరించారు. భవనం అభివృద్ధికి నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఖాదీ బోర్డు చిన్న పరిశ్రమల డైరెక్టర్ కొమ్ముల కన్నబాబును కూడా విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు కలిసి కమ్యూనిటీ భవనం అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.

సంతోష దీపావళి కావాలి:

సర్పవరం జంక్షన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళిని ప్రజ లంతా సంతోషంగా జరుపుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కోరారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో పండుగ చేసుకోవాలని ఆకాంక్షించారు.

కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి

రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు



సామర్లకోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వెలుగుల పండుగ దీపావళిని జిల్లా ప్రజలందరూ కాలుష్యరహితంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు కోరారు. జిల్లా ప్రజలందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిపై వెలుగు విజయం సాధించినట్లే ఈ దీపావళి మీ జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి, శ్రేయస్సు, విజయాలతో నిండిపోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.